క్లుప్తంగా

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన

నల్లగొండ టౌన్ : బండి సంజయ్‌ని బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించడాన్ని నిరసిస్తూ గురువారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద కళ్లకు నల్ల గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికోల దీపేందర్, ఎలిజాల వెంకటేశ్వర్లు, బోల్ల నాగరాజు, వనం వెంకటేశ్వర్లు, రమేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలో 8 మెడికల్ కళాశాలలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్వీ నాయకులు గురువారం పట్టణంలోని ఎన్జీ కాలేజీ వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్, నోముల క్రాంతియాదవ్, అరవింద్, మనోహర్, సాయికుమార్, గణేశ్, రవి, మల్లేష్, శివకుమార్, వెంకన్న, శ్రీలత, దుర్గ, దివ్య, రాధిక పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల నిరసన

చండూరు : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చండూరు ఎస్టీఓ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్‌చంద్ర, పందిరి శ్యామ్‌సుందర్, కట్ట జగన్నాథం, కుకుడాల గోవర్ధన్, గుండాల భిక్షమయ్య, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం నాంపల్లి ఎస్టీఓ కార్యాలయం వద్ద పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి ఉప కోశాధికారి ప్రసన్నకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సిలువేరు నారాయణ, రబీయాబేగం, జంపాల అనిల్‌కుమార్, కృష్ణయ్య, జగదీష్‌చంద్ర తదితరులు ఉన్నారు.

మొక్కల పంపిణీ

కనగల్ : ప్రతి ఒక్కరూ ఇంటికి మూడు మొక్కలు నాటి బాధ్యతగా పెంచుకోవాలని ఎంపీపీ కరీంపాష అన్నారు. గురువారం మండల పరిధిలోని చర్లగౌరారం గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు పెంచి కాలుష్య నివారణకు కృషి చేయాలన్నారు. సర్పంచ్ చింతల యాదగిరి, పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి రాజేందర్‌రెడ్డి, వార్డు సభ్యుడు కలకూరి నాగరాజు పాల్గొన్నారు.

ప్రోత్సాహకం అందజేత



నగదు అందజేస్తున్న కొరివి వెంకన్న

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 2022–23 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉట్కూరి వినయ్‌కుమార్‌కు చిట్యాలకు చెందిన కొరివి వెంకన్న తన తండ్రి బుచ్చయ్య జ్ఞాపకార్థం రూ.25 వేల నగదును గురువారం ఆ పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ప్రతిఏటా ఉత్తమ కనబర్చిన విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తానని తెలిపారు. దాత వెంకన్నను ఆ పాఠశాల హెచ్‌ఎం గోగికార్ మాధవి, ఎస్‌ఎంసీ చైర్మన్ పోల్లేపల్లి సత్యనారాయణ శాలువాతో సత్కరించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఏఎంసీ డైరెక్టర్ ఇమ్మడి వెంకన్న, పీఈటీ రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష

మర్రిగూడ : మర్రిగూడ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరుగు పేరుతో అధిక కోతలు విధించారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ నష్టపోయిన రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కోతలు విధించిన నగదును రైతు ఖాతాల్లో జమ చేసేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ గెలుపుతోనే పాల్వాయి ఆత్మకు శాంతి'

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరుతుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు నియమితులైన సందర్భంగా గురువారం నిర్వహించిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ర్యాలీ నిర్వహించి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. బురుకల భిక్షం, రహీంబాబా, బెల్లంకొండ శేఖర్, కర్నాటి శ్రీనివాసులు, దోనాల శ్రీనివాస్‌రెడ్డి, పంగ రామకృష్ణ, జావిద్, యాదయ్య, వెంకటేశం, రాజు, సురేష్, ఖలీల్, సమీద్ తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

నల్లగొండ టూటౌన్ : అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎన్జీ కాలేజీ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ తన చివరి శ్వాస వరకు దేశాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ జాన్‌శాస్త్రీ, కౌన్సిలర్లు మాతంగి సత్యనారాయణ, యామ కవిత, ఊట్కూరు వెంకట్‌రెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్, నాయకులు పెరిక ఉమామహేశ్వర్, జెర్రిపోతుల భాస్కర్‌గౌడ్, ఆలకుంట్ల మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో..

నల్లగొండ టౌన్ : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక ఎన్జీ కళాశాల వద్ద గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మహనీయుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, మహనీయుల ఆశయ సాధన సమితి అధ్యక్షుడు కత్తుల షణ్ముఖకుమార్, ప్రధాన కార్యదర్శి కత్తుల జగన్‌కుమార్, పెరిక కరంజయ్‌రాజు, ఉమామహేశ్వర్, వంటపాక యాదగిరి, పాలడుగు నాగార్జున, రాంబాబు, నర్సింహ, లింగస్వామి, బకరం శ్రీనివాస్, మల్లేషం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నల్లగొండలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్యాల : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పోకల దేవదాసు



నకిరేకల్ : పూలమాల వేస్తున్న టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

చిట్యాల : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని చిట్యాలలో దళిత సంఘం రాష్ట్ర నాయకుడు పోకల దేవదాసు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి దేవదాసు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎడ్ల మహాలింగం, జంపాల వెంకన్న, ఏర్పుల సైదులు, జిట్ట శేఖర్, సుంచు సైదులు, గాలి వెంకటయ్య, నూనె వెంకులు, తీగల కృష్ణయ్య, సుంచు లింగయ్య, జనగాం విజయ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని గురువారం నకిరేకల్ ఆయా పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, దైద రవీందర్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు మాచర్ల సైదులు, సుంకరబోయిన నర్సింహ, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, నక్క రాంబానేష్ పాల్గొన్నారు.

కుల సంఘాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నార్కట్‌పల్లి : కుల సంఘాల అభివృద్ధే ధ్యేయం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో రూ.30 లక్షల వ్యయంతో యాదవ సంఘం భవనానికి గురువారం వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. త్వరలో ప్రతి కుల సంఘానికి మండల కేంద్రంలో భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, పావని శ్రీధర్, రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, సావిత్రి, సర్పంచ్‌లు స్రవంతివెంకటేశ్వర్లు, మాధవిఅశోక్‌రెడ్డి, భద్రాచలం, బాలకృష్ణ, కొత్త నర్సింహ, వరలక్ష్మి రాంరెడ్డి, సతీష్, మధు, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, సోమనబోయిన నర్సింహ, సత్తయ్య, మల్లేషం ఉన్నారు.

ప్రజారోగ్య సంరక్షణకు ప్రాధాన్యం

కేతేపల్లి : ప్రజారోగ్య సంరక్షణకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని భీమారం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనానికి గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.



నార్కట్‌పల్లి : శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , ఎమ్మెల్యే చిరుమర్తి

అంతకుముందు కొప్పోలు గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టనున్న డ్రెయినేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిమట వెంకన్న, రైతుబంధు సమితి అధ్యక్షుడు మహేందర్, సర్పంచులు బడుగుల శ్రీనివాస్, అశ్విన్‌రాజ్, కప్పల చిరంజీవి, కొమిరిశెట్టి నరేష్, మట్టిపల్లి నాగరాజు, ఆలకుంట్ల రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ లక్ష్యం

రామగిరి(నల్లగొండ): ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. తిప్పర్తి మండలంలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేజీబీవీ, తిప్పర్తి హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు సంఘం సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగభూషణచారి, రాష్ట్ర అసోసియేషట్ అధ్యక్షుడు చిట్టిప్రోలు సదానందం, లక్ష్మారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, కత్తుల రవీందర్, ఎస్ఓ రాజేశ్వరీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరహరి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్ల పరిరక్షణకు కృషి చేయాలి

కట్టంగూర్ : ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా వాటి పరిరక్షణకు అధికారులు ప్రజాప్రతినిధులు ఐక్యంగా కృషిచేయాలని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సక్రమంగా విధులు నిర్వహించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో బడిబాట కార్యక్రమం సక్రమంగా నిర్వహించకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గి పాఠశాలలు మూతపడే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. తీవ్ర విద్యుత్ కోతలు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధ్వానంగా మారిన కురుమర్తి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సభ్యులు సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ పోరెళ్ల సునిత, ఎంఈఓ మేక నాగయ్య, ఏపీఎం వినోద, ఏపీఓ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.



వేదికపై ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య

జూనోసిస్ వ్యాధులపై అవగాహన ఉండాలి



యాంటీ రేబిస్ టీకా వేస్తున్న డాక్టర్

నల్లగొండ టౌన్: జూనోసిస్ వ్యాధులపట్ల ప్రజలు అవగాహన పెంచుకొని పెంపుడు కుక్కలకు విధిగా యాంటి రేబిస్ టీకాలను వేయించుకోవాలని పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ యాదగిరి సూచించారు. గురువారం నల్లగొండలోని జిల్లా పశువైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలను ఉచితంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు, జంతువులతో సన్నిహితంగా ఉండే వారికి జునోటిక్ వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. వైరస్ ద్వారా సంక్రమించే వ్యాధుల్లో రేబిస్, మెదడు వాపు వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, బ్యాక్టీరియా ద్వారా బ్రూసెల్లోసిస్ ఆంత్రాక్స్, టీబీ తదితర వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏడీ డాక్టర్ వి.శ్రీనివాస్‌రావు, డాక్టర్ సురేష్, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎంపీ కోమటిరెడ్డి పరామర్శ

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని ఫ్రూట్ గోదాములో ఇటీవల ఏసీ సిలిండర్ పేలి మృతి చెందిన వారి కుటుంబాలను గురువారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తన వంతుగా రెండు కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించానని తెలిపారు. వారి పిల్లల చదువు బాధ్యత కూడా తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. మృతి చెందిన కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కలెక్టర్‌కు, ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని తెలిపారు.

ఔరవాణి మాజీ సర్పంచ్ మృతి

నార్కట్‌పల్లి : మండలంలోని ఔరవాణి గ్రామ మాజీ సర్పంచ్ బైరు కృష్ణయ్య గౌడ్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గ్రామానికి చేరుకుని కృష్ణయ్య గౌడ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దైద రవీందర్, ఎంపీటీసీ ఎస్ఆర్ జయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ జక్కలి పరమేష్, వడ్డే భూపాల్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, బోసుసత్తి, మురళీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



నల్లగొండ : బాధిత కుటుంబ సభ్యుడిని పరామర్శిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కోమటిరెడ్డి ఆర్థికసాయం

కనగల్ : మండల పరిధిలోని జి యడవల్లి గ్రామానికి చెందిన పర్సనబోయిన క్షత్రయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లి నల్లగొండ పట్టణంలోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం క్షత్రయ్య వద్దకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెళ్లి పరామర్శించారు. అనంతరం క్షత్రయ్య భార్యకు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా బోయినపల్లి గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ బిచ్చల శ్రీను ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందగా ఆయన కుటుంబానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.లక్ష నగదును స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు.

9న కాళీకామాత బోనాలు

నకిరేకల్ : పట్టణంలోని సంతోషనగర్ కాలనీలో గల శ్రీ స్వయంభూ కాళీకామాత ఆలయంలో ఈ నెల 9వ తేదీన ఆదివారం ఆషాఢ మాసం బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ, వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సమావేశంలో నిర్వహించారు. 8న స్థానిక శివాలయం నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు, 9న అభిషేకాలు, అనంతరం బోనాల సమర్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, పోతుల సునీతరవీందర్, ఆలయ కమిటీ ప్రతినిధులు బ్రహ్మదేవర రవిశంకర్, కందాల లక్ష్మీనారాయణరెడ్డి, యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, పరమేష్, దేవయ్య పాల్గొన్నారు.

8న రాష్ట్ర వ్యాప్త నిరసనలు

నల్లగొండ టౌన్ : ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 8న నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ తెలిపారు. గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

నల్లగొండ: నల్లగొండలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్టడీ సర్కిల్ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, జూలై 16న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ 08682 220007 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రైతుబంధు రూ.372.94 కోట్లు జమ

నల్లగొండ అగ్రికల్చర్: రైతుబంధు పథకం కింద వానాకాలం పెట్టుబడి సాయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గురువారం నాటికి 4,31,666 మంది రైతుల ఖాతాల్లో రూ.372.94 కోట్లు జమ చేసింది. జిల్లా వ్యాప్తంగా 5,32,434 మంది రైతులకు రూ.623.02 కోట్లకు గాను ఇప్పటి వరకు ట్రెజరీకి 4,96,058 మందికి రైతులకు సంబంధించిన రూ.535.20 కోట్లు పంపించారు. జూన్ 26 నుంచి విడతలవారీగా ఖాతాల్లో జమ చేస్తున్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నల్లగొండ రూరల్ : మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి, తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద నల్లగొండ మండలంలోని పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నల్లగొండ మండల చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వినోద్‌కుమార్, రాములు, ఎల్లేష్, ముత్తయ్య, నరేష్, భద్రయ్య, కళావతి తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో..

రామగిరి(నల్లగొండ) : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు భీమగాని గణేశ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మన్నెం భిక్షం, పంచాయతీ కార్మికులు యూనియన్ అధ్యక్షుడు కంచర్ల జానయ్య, కార్యదర్శి పాలడుగు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం గురువారం సమ్మె ప్రారంభించారు. అంతకుముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కానుగు లింగస్వామి, యూనియన్ అధ్యక్షకార్యదర్శులు జిల్లా విజయ్, కొంగల నర్సింహ, పాండు, యాదయ్య, శంకర్, మంజుల, వాజీద్, కిరణ్, నగేష్, రాములు, రవి, మధు పాల్గొన్నారు.

చిట్యాల : గ్రామ పంచాయతీ కార్మికులకు గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. చిట్యాలలో గురువారం జీపీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. వరికల్ గోపాల్, చిట్టిమళ్ళ శ్రవణ్‌కుమార్, ఉయ్యాల లింగస్వామి గౌడ్, నాగిళ్ళ యాదయ్య, బెల్లపు అశోక్, రోయ్య అంజయ్య, పబ్బు చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ : మాట్లాడుతున్న కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ లక్ష్మీనారాయణ



చిట్యాల : సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న నూనె వెంకటస్వామి

కట్టంగూర్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం మండల జేఏసీ కన్వీనర్ పొన్న అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మండలంలోని జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాసర్ల స్వప్న, సీహెచ్ జానకిరాములు, వెంకన్న, యాదగిరి, శంకర్, వినోద, లక్ష్మి, ఎల్లమ్మ, పూలమ్మ, వెంకటేశ్వర్లు, గురవయ్య ఉన్నారు.

శాలిగౌరారం : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద గురువారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గూని గంగరాములు సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాన్ని రూ.21500 లకు పెంచాలన్నారు. సంఘం మండల అధ్యక్షుడు మందుల సాయిలు, ఉపాధ్యక్షుడు బోడ నర్సింహ, కార్యదర్శి చర్లపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి మద్ది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : చండూరు, గట్టుప్పల్ మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం చండూరు మండల కేంద్రంలో సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, నాగరాజు, వెంకన్న, దాసు, అంజమ్మ, లింగమ్మ, పుష్పలత, జంగమ్మ, కృష్ణ, ముత్తయ్య, మహేందర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఆయన మద్దతు పలికి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, మాదగోని యాదయ్యగౌడ్, దినేష్, సూర్యప్రకాష్, పగిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నరేష్, మరియమ్మ, వెంకటమ్మ, రవితేజ, పార్వతమ్మ, సులోచన, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో పోలేపల్లి రాములు, పెరుమాండ్ల మంజుల, ఊరిపక్క వెంకటయ్య, ఒంపు ముత్తమ్మ, అయితపాక పద్మ, రమణమ్మ, భారతమ్మ, గ్యార, యాదగిరి, ఆవుల ముత్తయ్య, మహేష్, నరసింహ పాల్గొన్నారు.



చండూరులో..



శాలిగౌరారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



మునుగోడు : మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

రామగిరి(నల్లగొండ) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దృష్టి సారించాలని బీఆర్‌ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ విద్యార్థుల సంఖ్య తగ్గడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిర్వాహకులపై కఠినంగా వ్యవహరించాలని ఎంఈఓకు సూచించారు. ఈ సమావేశంలో ఎంఈఓ కె.అరుంధతి, సర్పంచ్ రొట్టెల రమేష్, ముత్తినేని శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం రాంరెడ్డి

డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని ధర్నా

నకిరేకల్ : అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్‌లోని ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల ఎదుట గురువారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో ఎన్ని డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చిందో తెలపాలన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు చినేని జానయ్య, అనితాగౌడ్, మొగిలయ్య, నర్సింహ, సాయన్న, శ్రీనివాస్‌రెడ్డి, పల్స శ్రీను, రాంమూర్తి, రోశయ్య పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీ అరికట్టాలి

మునుగోడు : ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి నాయకుడు ఈదులకంటి కైలాష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బండారు శంకర్, సతీష్, ఏఐఎస్‌ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొనుగూరి వంశీ, ఉదయ్, ఆంజనేయులు, మల్లేష్, లింగస్వామి, రమేష్, శంకర్, నరేందర్, మహేష్, రమేష్, శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కంచర్లకు సన్మానం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన యువత హైదరాబాద్‌లో ఉన్న జక్కి రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో 200 కార్లలో బయలుదేరి గురువారం నల్లగొండకు భారీ ర్యాలీగా వచ్చారు. వారికి వీటీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణాభివృద్ధికి వందల కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి యువత అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ పెరిక కరణ్‌జయరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన సైదులు, పున్న సత్యం, కట్ట శ్రీను, వేణు, రాంబాబు, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న జక్కి రఘువీర్‌రెడ్డి, తదితరులు